


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL    ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి    ఆదివారం , 08-10-2023    సంపుటి : 06    సంచిక : 37    పేజీలు : 8    వెల : రూ 3-00

# ఎర్రకోట హామీలపై ప్రధాని మోదీ సమీక్ష



దిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఆయా పథకాల విధివిధానాలు, అమలు గురించి ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పీకే మిశ్రా, కేబినెట్ సెక్రటరీ రాజీవ్ గౌబాతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ప్రజంటేషన్ కూడా ఇచ్చారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా వారికి రుణ సదుపాయం గురించి ప్రధాని మోదీ స్వాతంత్ర్యో దినోత్సవం రోజున ప్రకటన చేశారు. గృహాలకు సౌర విద్యుత్ గురించీ మోదీ ప్రస్తావించారు.

# గుంటూరులో టీడీపి శాంతిర్యాలీ భగ్నం

**పోలీసుల అరెస్టులతో ఉద్రిక్తం**
**పోలీసుల తీరుపై నేతల మండిపాటు**
**నిర్బంధాన్ని అడ్డుకుని చొచ్చుకు వచ్చిన టిడిపినేతలు**

గుంటూరు,అక్టోబర్7( చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా గుంటూరులో టీడీపీతో పాటు ఇతర ప్రజాసంఘాలు చేపట్టిన శాంతి ర్యాలీపై పోలీసులు ఉక్కుపా దం మోపారు. 144 సెక్షన్ అమల్లో ఉందని, పోలీస్ యాక్ట్ 30ని అమలు చేస్తున్నామని నిరసనలకు అనుమతి లేదని పోలీసులు శాంతి ర్యాలీని అడ్డుకున్నారు. టీడీపీ నేతల్ని ఉదయం నుంచి ఎక్కడిడక్కడ హౌస్ అరెస్టు చేశారు. అయితే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయకుండా తెదేపా, జనసేన, సీపీఐ నాయకులు అజ్ఞాతంలోకి వెళ్లారు. శాంతిర్యాలీ నిర్వహించకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. దీంతో ఉదయం నుంచి గుంటూరులో ఉద్రిక్తంగా ఉంది. గుంటూరులోని లాడ్జి సెంటర్ నుంచి శాంతి ర్యాలీ ప్రారంభించాలనుకున్నారు. అందుకే ఆ సెంటర్ వైపు వెళ్లే దారులన్నీ మూశారు. వందల మంది పోలీసు ల్ని మోహరించినప్పటికీ.. లీడర్లం దర్నీ హౌస్ అరెస్టు చేసినప్పటికీ చంద్రబాబు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పోలీసు వలయం ఛేదించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నక్కా ఆనంద్‌బాబు, జీవీ ఆంజనేయులు, కొమ్మాలపాటి శ్రీధర్, జనసేన నేత శ్రీనివాస్ యాదవ్, పెద్ద ఎత్తున మహిళా రైతులు పాల్గొన్నారు. ముందస్తు పిలుపు మేరకు లాడ్జి సెంటర్‌కు చేరుకున్న కార్యకర్తలు శాంతి ర్యాలీ నిర్వహించకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. లాడ్జిసెంటర్ నుంచి అరండల్‌పేట వరకు సుమారు 800 మంది పోలీసులు మోహరించి.. నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్టు చేశారని కార్యకర్తలు మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లాడ్జి సెంటర్ నుంచి మార్కెట్ వద్ద ఉన్న



హిమని సెంటర్ వరకు శాంతి ర్యాలీ చేస్తామని టీడీపీ నాయకులు.. ఎస్పీని కలిసి అనుమతి కోరారు. కానీ పోలీసులు శుక్రవారం అనుమతి నిరాకరిస్తు న్నట్లుగా ప్రకటించారు. ర్యాలీకి రావొద్దని రాజకీయ పార్టీల నేతలకు నోటీసులు అందజేశారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టిం చినా శాంతి ర్యాలీ జరుగుతుందని ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని నక్కా ఆనంద్ బాబు ప్రకటిం చారు. ఈ ర్యాలీకి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం.. వచ్చిన వారిపై దురుసుగాప్రవర్తించడంపై టీడీపీ నేతలు మండిపడ్డారు. శాంతియుత నిరసనలు చేసే హక్కు ప్రజాస్వామ్యంలో అందరికీ ఉంటుందని పోలీసుల తీరుపై కోర్టుకెళ్తామని ప్రకటించారు.

## నెలల తరబడి సెక్షన్-30 ఏంటీ : అచ్చెన్నాయుడు



అమరావతి, అక్టోబర్7( ): ఆంక్షల పేరుతో పోలీసులు వ్యవహరి స్తున్న తీరుపై తీవ్రస్థాయిలో అచ్చెన్నా యుడు మండిపడ్డారు. 144 సెక్షన్ టీడీపీకేనా..? వైసీపీకి లేదా..? అని ఫైర్ అయ్యారు. సురక్ష అంటూ వైసీపీ నేతలు రోడ్డెక్కడం లేదా..? అని ప్ర శ్నిం చారు. నెలల తరబడి సెక్షన్-30 ఏంటని నిలదీశారు. సెక్షన్-30 విపరీతంగా వినియోగి ంచడంపై కోర్టుకెళ్తామన్నారు. పోలీసులే లేకుంటే తాడేపల్లి ప్యాలెస్ ఉండేది కాదన్నారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీపై ఆలోచన చేస్తున్నా మన్నారు. బాలయ్య టీటీడీపీ లీడర్లతో చర్చి స్తున్నామ న్నారు. దీనిపై నిర్ణయం తీసుకు ంటామన్నారు. జగన్ అవినీతి జరిగిందని సీబీఐ, ధారాల్లేకుండా అరెస్ట్ చేశారన్నారు. అందుకేప్రజలు స్వచ్ఛం దంగా రోడ్ల మీదకు వస్తున్నా రన్నారు.

# బిల్డప్ సీఎం జగన్ 27 సార్లు ఢిల్లీకెళ్లి ఏం సాధించారు..?

**వెనుకబడిన జిల్లాల రూ.1400 కోట్ల ప్యాకేజీ ఏమైంది..?**
**ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**




అమరావతి,అక్టోబర్7( ( ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ బిల్డప్ సీఎం జగన్ 27 సార్లు ఢిల్లీకెళ్లి సాధించేందేంటి అని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, ట్రిబుల్ ఐటీ నిధులు, వెనుకబడిన జిల్లాల రూ. 1400 కోట్ల ప్యాకేజీ ఏమైందని నిలదీశారు. పెట్రో కాంప్లెక్స్, తిరుపతి ఐజర్‌కు నిధులు ఏమయ్యాయని అడిగారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సులో జగన్ పచ్చి అబద్దాలు చెప్పారని మండిప డ్డారు 9,371 ఎకరాల్లో గంజాయి ధ్వంసం చేశామన్నారని.. వాటి రుజువులు ఏవి? పోటోలు న్నాయా? విజువల్స్ ఏమయ్యాయని నిలదీ శారు. రాష్ట్రంలో నిజంగా గంజాయిని అరికడితే బెంగుళూరు, ఉత్తరప్రదేశ్, కేరళ, డిల్లీ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లలో పట్టుబడ్డ గంజాయి ఏపీ నుంచే వచ్చాయని అక్కడి పోలీసు ధికారులు ఎందుకు చెబుతా రని అడిగారు. బెంగుళూరులో కస్టమ్స్ అధికారులు ఓ పార్సిల్‌ను పరిశీలిస్తే 4.49 కిలోల ఎఫిడ్రిన్ అనే మత్తు పదార్థం దొరికిందని చెప్పారన్నారు. ఇది విజయవాడ భారతీ నగర్‌లోని కొరియర్ సంస్థ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్తున్నట్టు గుర్తించారన్నారు. గతంలో గుజరాత్ ముంద్రా పోర్టులో ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ పేరుతో రవాణా చేస్తున్న 72 వేల కోట్ల హెరాయిన్ పట్టుబడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజల్ని నాశనం చేసి గంజాయి పండించి వైసీపీ ఎమ్మెల్యేలు కోట్లు కొల్లగొడుతు న్నారని ఆరోపించారు. సీఎంకి సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవని విమర్శిం చారు. రాయలసీమ ఎండిపోయేలా తీర్మానం చేస్తే... కేంద్ర జలశక్తి మంత్రిని ఎందుకు కలవలేదని అడిగారు. కలవాల్సింది ఇరిగేషన్ మంత్రినా? నిర్మలా సీతారామన్‌నా? అని ఎమ్మెల్సీ అన్నారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడేందుకు, తన కేసుల మాఫీకోసమే సీఎం డిల్లీ పర్యటనలు అని వ్యాఖ్యలు చేశారు. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుదే అని చెప్పుకొచ్చారు. జీ20 సదస్సులో అరకు కాఫీని విదేశీ ప్రతినిధులకు గిఫ్ట్‌గా ఇచ్చినందుకు చంద్రన్నకు పాధాబివందనమన్నారు. అలాంటి ఉత్తరాంధ్రని గంజాయితో నాశనం చేస్తూ... కేంద్రానికి తప్పుడు నివేదికలిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయికి బానిసలై తాడేపల్లి సీఎం ఇంటి పక్కనే రైల్వే ట్రాక్‌పై ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. సీఎం జగన్ అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఢిల్లీ వెళ్లిన సీఎం ట్రిబ్యు నల్ గురించి ప్రధానిని కలవకుండా అక్కడే ఉండి లేఖ రాయడం ఏంటి? అని ప్రశ్నించారు. సీమను ఎడారి చేసేలా నిర్ణయాలు జరుగుతున్నా... జగన్ మాత్రం ఏమీ పట్టనట్టున్నా రని.. జగన్ సీమకు చేస్తున్న అన్యా యం ప్రజలకు అర్థమైందని పంచు మర్తి అనురాధ వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబుకు మద్దతుగా**

# 'కాంతితో క్రాంతి'



అమరావతి: ,) తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా, ఆయనకు మద్దతు తెలుపుతూ తెదేపా మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'మోత మోగిద్దాం' తరహాలో 'కాంతితో క్రాంతి' పేరుతో నిరసన చేపట్టింది. శనివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 వరకు తెదేపా నేతలు, కార్యకర్తలు, చంద్రబాబు అభిమానులు లైట్లు ఆపేసి, దీపాలు వెలిగించి నిరసన తెలిపారు. కొందరు రహదారిపై వెళ్తూ వాహనాల లైట్లు బ్లింక్ చేసి నిరసన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి, దిల్లీలో లోకేశ్ దీపాలు వెలిగించి చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ వద్ద ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దీపాలు వెలిగించి సంఘీభావం తెలిపారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలంతా వాకిళ్లు, బాల్కనీలు, వీధుల్లోకి వచ్చి దీపాలు, కొవ్వొత్తులు, మొబైల్‌టార్చ్‌లు, టార్చ్‌లైట్లతో వెలుగులు ప్రదర్శించి సామూహిక నిరసన తెలపాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలను 'బాబుతో నేను' పేరుతో సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలని ఆయన కోరారు. తెదేపా అధినేత చంద్రబాబు జైలు నుంచి బయటకి వచ్చి రాష్ట్రంలో వెలుగులు నింపడం ఖాయమని ఏపీ తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్ వద్ద ఆయన మాట్లాడుతూ.. నిజాయతీగా రాజకీయాలు చేసిన పున్నమి చంద్రుడు చంద్రబాబు అని అన్నారు. "అక్రమ కేసులో అరెస్టు చేసి చంద్రబాబును జైలులో ఉంచారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన్ని అరెస్టు చేశారు. 29 రోజులైంది.. ఏమైనా ఆధారాలు సంపాదించారా? కార్యకర్తల కష్టంతో నడిచే పార్టీ మాది. మా పార్టీకి చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విరాళాలు వచ్చాయి. మా పార్టీకి 40 ఏళ్ల చరిత్ర ఉంది. నిన్న, మొన్న వచ్చిన మీ పార్టీకి వందల కోట్లు ఎలా వచ్చాయి?" అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

# ఐటి కంపెనీలను కాదు ముందుగా

**నీటి వాటాల సంగతేల్చు : శైలజా నాథ్**

అనంతపురం,అక్టోబర్7 ): తెలంగాణ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజా నాథ్ కౌంటర్ ఇచ్చారు. ఐటీ కంపెనీలు ఏపీకి పంపిస్తాం... స్థలాలు ఇప్పిస్తాం అని చెప్పడం కాదని నీటి వాటాల సంగతేంటని ప్రశ్నించారు. కేటీఆర్ ఐటీ కంపెనీలు ఏపీకి పంపిస్తామని చులకన భావనతో మాట్లాడడం.. తమ మనోభావాలను దెబ్బతీసిందన్నారు. కృష్ణా జలాల పంపిణీపై కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్ రాయలసీమకు చావు దెబ్బలాంటిదన్నారు. బీజేపీ అప్పర్ భద్ర ప్రాజెక్టును కర్ణాటక ఎన్నికల కోసం వాడుకుందని శైలజానాథ్ అన్నారు. ఇప్పుడు తెలంగాణ ఎన్నికల కోసమే కృష్ణా జలాల పంపిణీపై కొత్త నోటిఫికేషన్ బీజేపీ ఇచ్చిందన్నారు. రాయలసీమకు శ్రీశైలం నీటిని ఇవ్వాలన్నారు. హంద్రీనీవా గాలేరు నగరి ప్రాజెక్టులు మూతపడుతాయని శైలజానాథ్ అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.



ఢిల్లీకి వెళ్లడం కాదు.. రాష్ట్రానికి కావాల్సిన హక్కులను సాధించడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా అందరినీ కలుపుకుని పోయి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. బీజేపీ దుర్మార్గాన్ని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని శైలజానాథ్ అన్నారు.

# ఏపీకి ఇచ్చిన ప్రతీ నీటి బొట్టును రక్షించుకుంటాం: మంత్రి అంబటి



అమరావతి: కృష్ణా జలాలపై వివా దం చాలా కాలంగా జరుగు తోంద ని.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారమే రాష్ట్రాలు నీటిని వినియోగం చేస్తున్నాయని ఏపీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు స్పష్టంచేశారు .బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారం ఏపీకి నష్టం జరుగుతుందని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామన్నారు. కోర్టులో స్టే ఉన్నందు వల్ల ట్రైబ్యునల్ ఇచ్చిన తదుపరి ఆదేశాలు అమలు కాలేదని వివరించారు. అవార్డు గెజిట్‌లోనూ ప్రచురణ చేయలేదన్నారు. తాజాగా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ పొడిగించడం ఏపీకి ఆమోద యోగ్యం కాదని.. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తప్పని చెప్పారు. దీనిపై కేంద్ర హోంమంత్రికి సీఎం జగన్ విజ్ఞప్తి చేశారని, ప్రధానికి లేఖ కూడా రాశారని వివరించారు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌ను పొడిగిస్తూ తీసుకున్న ఈ నిర్ణయంపై సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేస్తామని అంబటి స్పష్టం చేశారు. బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన అవార్డే తుది నిర్ణయమన్నారు. ఏపీకి 511, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించారని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి ఇచ్చిన ప్రతీ నీటి బొట్టును రక్షించుకుంటామన్నారు.

# ఎసిబికి చిక్కిన రెవెన్యూ అధికారులు

**రైతు నుంచి లంచి తీసుకుంటుండగా పట్టివేత**

కడప,అక్టోబర్7 ( రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెవెన్యూ అధికారులను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వీరపనాయునిపల్లి మండలం వెల్దుర్తికి చెందిన రైతు శేఖర్ తన ఆరు ఎకరాల పొలం చుక్కల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించుకోవడానికి 2012 నుంచి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, వీఆర్వో మునికృష్ణ రూ. 50 వేలు ఇవ్వాలని లంచం డిమాండ్ చేశారు. దీంతో రైతు శేఖర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు వీరపునాయునిపల్లె రెవెన్యూ కార్యాలయంపై దాడి చేశారు. రూ. 30 వేలు లంచం తీసుకుంటూ వీఆర్వో మునికృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# సంపాదకీయం

ఆదివారం , 08-10-2023

## జలవివాదాలను కొనసాగించరాదు !

దేశంలో జలవివాదాల పరిష్కారం, నదుల అనుసంధానంలో కేంద్రం సమర్థ నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఈ కారణంగా జలసంరక్షణ కొడిగడుతోంది. అలాగే రాష్ట్రాల మధ్య జలపంచాయితీలు తేలడం లేదు. ఇటీవల కర్నాటక, తమిళనాడు మధ్య మరోఆరు కావేరీ పంచాయితీ ముదిరి బందుల వరకు వెళ్లింది. ఇలా ఎంతకాలం ఈ సమస్యలను పొడగిస్తూ పోతే అంతగా అవి ముదిరి పోతాయని గుర్తించాలి. నదులను జాతీయ సంపత్తిగా గుర్తించ, వాటిని మన భూ, తాగునీటి అసవరాలకు తగ్గట్లుగా తీర్చిదిద్దాలి. కొత్త ప్రాజెక్టులను కట్టుకోవాలి. సముద్రంలోకి నదీ సంపద వృధాగా పోకుండా చూసుకోవాలి. అందుకు బృహత్ ప్రణాళిక అవసరం. కానీ పాలక పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంలో అడుగు వేయడం లేదు. కేవలం రాజకీయ లబ్ధికి కావాల్సిన విషయాలను ఎగదోస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఇది తగదని కేంద్రం గుర్తిస్తే మంచిది. తాజాగా ఎన్నికల ముందు కృష్ణాజలాల పంచాయితీపై తీసుకున్న నిర్ణయం, బోర్డు ఏర్పాటు, పంపకాల వల్ల తెలంగాణ ఒప్పుకున్నా ఎపి మడతపేచీ పెడుతోంది. ఇలాంటి పంచాయితీలు రాకుండా ఇరు రాష్ట్రాలను కూర్చోబెట్టి ఒప్పందాలు చేస్తే బాగుండేది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీకి సంబంధించి బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యున్‌లకు అధికారాలు కట్టబెడుతూ కేందప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. బుధవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం మేరకు జారీచేసిన టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను శుక్రవారం రాత్రి గెజిట్‌లో ప్రచురించారు. గోదావరి జలాల మళ్లింపు ద్వారా కృష్ణాలోకి వచ్చే జలాలపై కూడా విచారణ జరపాలని సూచించింది. మూడేండ్లలో విచారణ పూర్తిచేసి నివేదిక సమర్పించా లని ఆదేశించింది. ఎపీ పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం కృష్ణా జలాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదించిన ప్రాజెక్టులవారీగా కేటాయించాల్సి ఉన్నది. నీటిలభ్యత తక్కువగా ఉన్నప్పుడు ప్రాజెక్టులవారీగా వినియోగించుకోవడానికి ఆపరేషన్ ప్రొటోకాల్‌ను రూపొందించాల్సి ఉన్నది. ఆ మేరకు విచారణ చేపట్టాలని ఇప్పటికే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ -2కు కేంద్రం టీవోఆర్ జారీ చేసింది.ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 కింద చేపట్టిన విచారణ యథాతథంగా కొనసాగుతుంది. పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించడంతో కృష్ణాలో ఏర్పడిన 80 టీఎంసీల మిగులు జలాల్లో ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలను కేటాయించారు. ఆ జలాలను నాగార్జునసాగర్ ఎగువన మాత్రమే వాడుకో వాల్సి ఉన్నది. ఆ 45 టీఎంసీల జలాలపైనా ట్రిబ్యునల్ విచారణ జరిపి ఏపీ, తెలంగాణకు పంచాల్సి ఉన్నది. అంతరాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం 1956 సెక్షన్ 5(1) ప్రకారం ట్రిబ్యునల్-2 విచారణ జరిపి నివేదిక సమర్పించాలి. ఈ క్రమంలో. కృష్ణ ట్రైబ్యునల్ విషయంలో ఎపి సిఎం జగన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి సీఎం జగన్ లేఖ రాశారు తదుపరి చర్యలు తీసుకోకుండా నిలిపి వేయాలని లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం కృష్ణా జలాల పై కోర్టులో కేసులు పెండింగ్ ఉండడంతో తదుపరి చర్యలు నిలిపి వేయాలని జగన్ కోరారు. ప్రధానికి ముఖ్యమంత్రి రాసిన లేఖలో కీలక అంశాలు వెల్లడించారు. కృష్ణానదిలో 2130 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని...ట్రైబ్యునల్ లెక్కకట్టిందని వెల్లడించారు. 75శాతం ప్రవాహా లు ఉంటాయన్న అంచనాతో ఈ లెక్క వేసిందని.... దీని ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టీఎంసీల నీటిని కేటాయించింది చెప్పారు. 2130 టీఎంసీల కన్నా అధికంగా ఉన్న నీటిని, మిగులు ప్రవాహాలను ఉపయోగించుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. కృష్ణానదీ జలాలపై ఆధారపడ్డ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో దాఖలు చేశాయి. సెక్షన్ 5(2) ప్రకారం ఐచిఆ÷ు-ఎఎ నివేదికను పక్కన పెట్టాలంటూ ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టును అభ్యర్థించింది. సుప్రీం కోర్ట్ తన ఉత్తర్వుల ద్వారా 2011 సెప్టెంబర్ 16న స్టే ఇచ్చింది. ఈ సమస్యను కేంద్ర జలశక్తిశాఖ మంత్రి దృష్టికి 2021 వ సంవత్సరంలో తర్వాత 2022వ సంవత్సరంలో తీసుకురావడం జరిగింది. ట్రైబ్యునల్ ద్వారా జరిగిన కేటాయింపులకు ఎలాంటి భంగంరాకుండా చట్టపంగా న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థన, ఫిర్యాదు ప్రకారం.. ఈ విధివిధానాలు కేవలం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకే పరిమితం చేశారు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల కృష్ణానది ప్రవాహాలపై ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజ నాలకు విఘాతం కలిగే అవకాశం ఉందని కూడా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు మాత్రమే వీటిని పరిమితం చేయడం, కృష్ణా పరీవాహక ప్రాంతంలోని ఇతర రెండు రాష్ట్రాలయిన మహారాష్ట్ర కర్ణాటకలను పూర్తిగా మినహాయించాలని ఏకపక్షంగా సూచించడం అశాస్త్రీయమని తెలిపారు. ఇది జాతీయ ఆస్తి అయిన నీటి వనరులను న్యాయంగా వినియోగించుకోవ డానికి వ్యతిరేకమైంది కూడా అన్నారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకుని, ఇందులో ఉన్న న్యాయపరమైన చిక్కులను పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, తదుపరి చర్యలు తీసుకోకుండా సంబంధిత వ్యక్తులను ఆదేశించవలసిందిగా కోరారు. మొత్తంగా ఇక్కడా పేచీ వచ్చిందని గుర్తించాలి. నిజానికి జాతీయ జల విధానం ఉంటే ఇలాంటి పంచాయితీలు రావు. ఇదొక కృష్ణా జలాలలకు సంబంధించిన వ్యవహారమే కాదు.

## ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు భరోసా కలిపిస్తూ ఎమ్మెల్యే పర్యటన



కూకట్ పల్లి ): తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం భరోసా కలిపిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.బాలానగర్ డివిజన్ పరధిలోని ఇందిరానగర్ లో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సంక్షేమ సంఘం సభ్యులతో సమస్యల పై చర్చించారు. అనంతరం సుమారు 1300 మందికి 1 రూపాయి మంచినీటి నల్ల కనెక్షన్లు మంజూరు చేశారు. తదుపరి ఇందిరానగర్ సంక్షేమ సంఘం సభ్యులు, అధ్యక్షుడు గోవు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు వేరే ఏ రాష్ట్రాల్లో లేవని, ఈ పథకాలను అర్హులైన తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయానికి 24 గంటలు కరెంట్ ఇస్తున్న ఘనత కేసీఆర్ దేనని కొనియాడారు. డివిజన్లో బస్తీ దవాఖాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నా మన్నారు. పేదింటి బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లు ప్రవేశపెట్టి వారి కళ్లల్లో ఆనందం నింపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డి జి ఎం వెంకటేశ్వర్లు, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ పాల్గొనడం జరిగింది.

## తోగ్గూడెంలో అక్రమంగా విద్యుత్ చౌర్యం.

**విద్యుత్ చౌర్యం పై గట్టి నిఘా!**
**నివారణ కోసం అన్ని విభాగాలు దృష్టి.**







భద్రాద్రి మణుగూరు/ ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ చౌర్యం రోజురోజుకు పెరుగుతుంది. విద్యుత్ చౌర్యానికి పాల్పడేది కూడా బడా బాబులే ఎక్కువగా ఉండడంతో సంబంధించిన అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తుండడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణుగూరు మండలంలోని తోగ్గూడెం గ్రామ పంచాయితీ సమ్మక్క సారక్క దేవాలయం సమీపంలో శివమ్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు అక్రమంగా విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న వీధి లైట్ పోల్ నుండి ఫంక్షన్ హాల్ వెళ్లే రహదారి వెలుతురు కోసం ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నాడు. కరెంట్ పోల్ నుండి 30 మీటర్ల దూరం వరకు సర్వీస్ వైర్ వాడి శివమ్ ఫంక్షన్ వెళ్లే దారి అర్చికి ఎల్.ఇ.డి లాంప్ పెట్టి అధికారులకు తెలియకుండా కనెక్షన్ తీసుకొని విద్యుత్ చౌర్యం చేస్తున్నారు. విద్యుత్ చౌర్యం ఇలాజిల్లాలో విద్యుత్ చౌర్యం పలు విధాలుగా జరుగుతోంది. మీటరు నుంచి, మీటరు లేకుండా నేరుగా కూడా చోరీ జరుగుతోంది. తక్కువ లోడ్‌కు కనెక్షన్ తీసుకుని ఎక్కువ లోడు విద్యుత్ వాడకం, కేటగిరి ఒన్ సర్వీసులు కేటగిరి టుకు వాడడం ద్వారా వినియోగదారులు విద్యుత్‌ను చోరీ చేస్తున్నారు. దీనికితోడు బ్యాక్ బిల్లింగ్ వంటి విధానాలతో విద్యుత్ చౌర్యం జరుగుతోంది. మిల్లులు, బడా వ్యాపారులు విద్యుత్ చోరీకి పాల్పడుతున్నారు. సామాన్యులు తమ కరెంట్ బిల్లులను సక్రమంగా చెల్లిస్తున్నా, బిల్లులు అధికంగా రావడం వంటి పలు తప్పిదాలు జరుగుతున్నాయి. చౌర్యం నివారణకు చర్యలు విద్యుత్ చౌర్యాన్ని నిరోధించడానికి టీఎస్ ఎన్పిడిసిఎల్ ఆధ్వర్యంలో కొన్ని విభాగాలు పనిచేస్తున్నాయి. విజిలెన్స్ ఆపరేషన్ వంటి విభాగాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ విద్యుత్ చౌర్యానికి పాల్పడే వారిపై కొరడా ఝులిపిస్తున్నాయి.విద్యుత్ చౌర్యయానికి పాల్పడితే కఠిన చర్యలు: ఏఈ వేణుగోపాల్ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తోగ్గూడెంలో అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడిన శివమ్ ఫంక్షన్ హాల్ నుండి సర్వీస్ వైర్ తొలగించి స్వాధీనం చేసుకున్నాం. మరల ఇటువంటి చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## 45వ డివిజన్ లో 13లక్షల వ్యయం తో సిసి రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం సెప్టెంబర్ 07. నగరంలోని 45వ డివిజన్ లో డాక్టర్ పాలేటి శ్రీకాంత్ ఇంటి వద్ద నుండి పాత ఏపిజీవిబీ బ్యాంక్ వరకు ఎల్ఆర్ఎస్ నిధులు 13లక్షల వ్యయం తో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణపనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, 45 వ డివిజన్ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ గతంలో ఖమ్మం ఎలావుందో ఇప్పుడెలా ఉందో, ఎలా అభివృద్ధి చేసామో ప్రజలు గమనించి మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మేయర్ పునుకొల్లు నీరజ, సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్, బీ ఆర్ ఎస్ నగర ఉపాధ్యక్షులు జక్కుల లక్ష్మయ్య, గోలి అనూప్, డాక్టర్ పసుమర్తి శ్రీనివాసరావు, టూ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు జక్కుల వెంకటరమణ, రేగళ్ల కొండలు, తెనాలి వీరబాబు, గొట్టేపర్తి శ్రీనివాసరావు, 45వ డివిజన్ అధ్యక్షులు గుమ్మడివల్లి శ్రీనివాస్, వల్లూరి విజయ్, షేక్ ఇక్బాల్, మేన మహేష్, ఆదినారాయణ, అనూప్, చంద్రకాంత్, అంగన్వాడీ టీచర్ లు లక్ష్మి, రమ్య, శోభ, పద్మ సుమిత్ర, షీల, కోపూరి గిరి, కర్నె వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ లో ఈనెల 15 నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు



ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 07 విభారె న్యూస్ :-ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 15 నుండి 26 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం ఉత్సవ కమిటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి అమ్మవారి దేవీ నవరాత్రి ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుండి ప్రతినిత్యం ఉదయం సుప్రభాత సేవ మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి క్షీరాభిషేకం , శ్రీ నగరేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, ఉభయ దారులు చే పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం మహా మంగళహారతి.. జప హోమాలు ఉంటాయని తెలిపారు.ఉత్సవ వివరములు..దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రతినిత్యం ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్ తెలిపారు. ఈనెల 15న శ్రీ రాజరాజేశ్వరి అలంకారం, 16న శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం, 17న శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 18న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారం, 19న శ్రీ ఉపాంగ లలితా దేవి అలంకారం, 20న శ్రీ మహా సరస్వతి దేవి అలంకారం, 21న శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, 22న దుర్గాష్టమి సందర్భంగా శ్రీ మహిషాసుర మర్దని దేవి అలంకారం,23 న శ్రీ దుర్గా దేవి అలంకారం, 24 న శ్రీ విజయలక్ష్మి దేవి అలంకారం, రాత్రి తొట్టి గ్రామోత్సవం 25న అమ్మవారి పాన్పు సేవ అలంకారాలు ఉంటాయని అధ్యక్షుడు వినోద్ కుమార్ తెలిపారు. ప్రతినిత్యం సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, నిరంజన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాదం శెట్టి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి రవీంద్రనాథ్, లగిశెట్టి సుబ్రహ్మణ్యం, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కోశాధికారి వంకదార రాజేంద్రప్రసాద్, రవిశంకర్, నగేష్ కుమార్, నాగేశ్వరరావు, కిషోర్ కుమార్, సుధాకర్, చక్రపాణి, మురళీకృష్ణ, సురేష్ కుమార్, ఆరవేటి వెంకటసుబ్బయ్య, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, మహేష్ కుమార్, ఆలయ గుమాస్తా నూకల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో కొనసాగుతున్న రిలే దీక్షలు



ఆళ్లగడ్డప్రతినిధిఅక్టోబర్07 విభారె న్యూస్ :-మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ చేస్తున్న దీక్షలు ఆళ్లగడ్డలో కొనసా గుతున్నాయి. చంద్రబాబు గారికి తోడుగా మేము సైతం అంటూ శనివారం మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగామోత్కులపల్లెసర్పంచ్‌వేణుగోపాల్‌రెడ్డి, కాంట్రాక్టర్ నన్నేబైగారి జిలానిమాట్లాడుతూ చంద్రబాబు జైలు నుంచి విడుదల అయ్యేం తవరకు తమ ఉద్యమం ఆగదన్నారు. వైకాపా పాలనలో ప్రజలు విసిగిపో యారన్నారు .. రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో వనిపెనీట గోపాల్, కొత్తపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి ): నియోజక వర్గం బాలా నగర్ చౌరస్తా ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరుగుతున్న ఆశావర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా సెక్రటరీ ఐలాపురం రాజశేఖర్, ఫతే నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కుక్కలా రమేష్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, ఫతే నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, నర్సింహా యాదవ్, వినయ్ ముదిరాజ్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు జ్యోతి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, భారతమ్మ, రేణుక, జ్యోతి, మహేందర్, నర్సింగ్ రావు, శేఖర్ గజానంద్, అరుణ్ గౌడ్, భరత్, ఆశ వర్కర్లు సౌభాగ్యమ్మ, పుష్పాణీల, అనిత, సబియా, సరళ, సంతోష భాయి, వినోద తదితలు పాల్గొన్నారు.

# పాపం...కన్నా....



గుంటూరు, అక్టోబరు 7, కన్నా లక్ష్మీనారాయణ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత. మంత్రిగా అనేక సార్లు ఆయన ఉమ్మడి రాష్ట్రంలో పనిచేశారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కాపు సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్. వంగవీటి రంగా తర్వాత తాను మాత్రమే కాపు సామాజికవర్గానికి నేతగా ఆయన భావిస్తుంటారు. గుంటూరు జిల్లా రాజకీయాల నుంచి కన్నాను వేరు చేసి చూడలేం. అలాంటి కన్నా లక్ష్మీనారాయణ ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. ఆయన కండువా కప్పుకున్నప్పుడు ఉన్న ఉత్సాహం ఇప్పుడు కనిపించడం లేదు. కన్నా లక్ష్మీనారాయణ ఏమై పోయారబ్బా అంటూ తెలుగుదేశం పార్టీ నేతలే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కన్నా లక్ష్మీనారాయణకు తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం బాగానే ప్రయారిటీ ఇచ్చింది. ఆయన కూడా నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. చివరకు కోడెల కుటుంబాన్ని కాదని సత్తెనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించింది. వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి నుంచి పోటీ చేసి టీడీపీ అధికారంలోకి వస్తే కన్నా లక్ష్మీనారాయణకు మంత్రి పదవి గ్యారంటీ అని కూడా ఆయన అనుచరులు ఆనంద పడ్డారు. కన్నా కూడా సత్తెనపల్లిలో తన కార్యక్రమాలను ముమ్మరం చేశారు. కానీ స్కిల్ డెవలెప్‌మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబు అరెస్టయి జైలుకెళ్లి దాదాపు నెల రోజులు గడుస్తున్నప్పటికీ కన్నా లక్ష్మీనారాయణ ఆయనతో ములాఖత్ కాకపోవడం చర్చనీయాంశమైంది. కన్నా లక్ష్మీనారాయణ ఊహించింది వేరు.. జరుగుతున్నది వేరు. ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ? దగ్గరయిన తర్వాత కన్నాను దూరం పెడుతున్నారని ఆయన భావిస్తున్నట్లుంది. చివరకు చంద్రబాబు జైలు కెళ్లిన తర్వాత సీనియర్ నేతగా కీలక నిర్ణయాల్లో కన్నాకు పార్టీ నేతలు చోటు కల్పించలేదు. సమావేశాలన్నీ నందమూరి బాలకృష్ణ, యనమల, అచ్చెన్నాయుడు వంటి నేతలు పాల్గొన్నా అభ్యంతరం లేదు కాని, పట్టాభి వంటి కొత్త తరం నేతలు కూడా పాల్గొని కీలక నిర్ణయాల్లో భాగస్వామ్యులు కావడం కన్నా లక్ష్మీనారయణ వర్గం జీర్ణించుకోలేకపోతుంది. తమ నేతకు జరిగిన అవమానంగా భావిస్తుంది.చంద్రబాబుతో సమానంగా రాజకీయ అనుభవం ఉన్న తమ నేతకు ఇలాంటి అవమానాలు ముమ్ముందు ఎన్ని ఎదుర్కొనాలోనన్న సందేహాలు కన్నా వర్గీయులను వెంటాడుతున్నాయి. తెలుగుదేశం పార్టీలో చేరేటప్పుడు హడావిడి చేసిన జిల్లా పార్టీ నేతలు కూడా ఇప్పుడు కన్నాను పట్టించుకోవడం మానేశారంటున్నారు. కాపు సామాజికవర్గం నేతగా కన్నాను దూరంపెట్టి పవన్ కల్యాణ్ ను దగ్గరకు తీసుకోవడం పట్ల కూడా ఆయన వర్గం కొంత కినుకు వహించినట్లుంది. ఇంతకీ కన్నా పార్టీలో హ్యాపీగా ఉన్నారా? లేదా? అన్నది ఇప్పుడు గుంటూరు రాజకీయాల్లో హట్ టాపిక్ గా మారింది. అయితే కన్నాకు అంతకు మించి వేరే దారిలేదన్నది ఆయన ప్రత్యర్థులు సయితం అంగీకరిస్తున్నారు. టీడీపీలో చేరి కన్నా తప్పు చేశారంటూ ఆయన వర్గం నుంచే కామెంట్స్ వినపడుతున్నాయి.

# విశాఖలో ఫుడ్ రెస్టారెంట్

విశాఖపట్టణం, అక్టోబరు 7, సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులకు అనిర్వచనీయమైన అనుభూతిని, ప్రశాంతతను, వినోదాన్ని అందించగలిగే ప్రదేశం విశాఖ. ఇక్కడ అందమైన బీచ్‌లు, అద్భుతమైన పార్కులు, పచ్చదనం పరచుకున్న ఎత్తైన తూర్పు కనుమలు, లాంటి ప్రాంతాలు మనసును ఆహ్లాదపరుస్తాయి. పర్యాటక ప్రదేశాలు మాత్రమే కాదు ఇక్కడి తినుబండారాలు విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు పరిమితమైన స్థానిక ఆహార రుచులు కూడా టూరిస్టులకు అంతే ప్రత్యేకంగా అనిపిస్తాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని వాల్తేరు డివిజన్ రైల్వే అధికారులు విశాఖపట్నం రైల్వే స్టేషన్ లో సరికొత్త రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అంతే రైల్వే స్టేషన్ ముందున్న బస్టాప్ దగ్గర చాలా స్థలం నిరుపయోగంగా ఉంది . అక్కడే వైజాగ్ ఫుడ్ ఎక్స్‌ప్రెస్ పేరుతో ఒక రెస్టారెంట్ నిర్మించాలని నిర్ణయించారు. మామూలు కాంక్రీట్ నిర్మాణం కాకుండా పాడైపోయిన 'కోచ్' ను ఆధునీకరించి ఒక రెస్టారెంట్ ఏర్పాటు చేస్తే అందరినీ ఆకట్టుకుంటుందని భావించారు. అంతే వేగంగా ఒక పాత రైలు కోచ్‌ను తీసుకువచ్చి, రెస్టారెంట్‌గా తీర్చిదిద్దారు. అందంగా తయారుచేశారు. ఇటీవల కాలంలో అందరినీ ఆకట్టుకుంటున్న మండీ రెస్టారెంట్ టైప్‌లో మరొకదాన్ని కూడా ఏర్పాటు చేశారు.ప్రధానంగా విశాఖ లో లభించే సీ ఫుడ్ కు పిచ్చ గిరాకీ. విశాఖ స్టార్ హోటల్స్‌లో లభించే సీ ఫుడ్ ఆహారాన్ని పక్కన పెడితే విశాఖ స్థానిక హోటళ్లలో లభించే అథెంటిక్ ఫుడ్‌కు విపరీతమైన గిరాకీ ఉంటుంది.విశాఖ అథెంటిక్ ఫుడ్ తినాలంటే ఇకపై విశాఖ నగర వీధుల్లో తిరగక్కర్లేదు. మీరు కానీ విశాఖకు రైల్ లో వచ్చినా, లేదంటే ఏ రకంగా వచ్చినా ఒక్కసారి విశాఖ రైల్వే స్టేషన్ కు వెళ్లారంటే చాలు మీకు ట్రైన్ కోచ్ లో నిర్వహిస్తున్న ఒక అందమైన రెస్టారెంట్ మనకు రుచికరమైన ఫుడ్ ను అందిస్తుంది. అరకు బొంగు చికెన్ నుంచి స్టఫడ్ క్రాబ్ వరకు మనకు ఆ విశాఖ కోచ్ ఎక్స్‌ప్రెస్‌లో గంటలూ అందుబాటులో 24 ఉంటాయిఈ కోచ్ రెస్టారెంట్ కు విపరీతమైన క్రేజ్ వచ్చింది. అటు ప్రయాణీకులతో పాటు ఇటు నగర వాసులకూ ఇప్పుడు అదొక సరికొత్త డెస్టినేషన్. అర్ధరాత్రి తర్వాత ఫుడ్ తినాలంటే నేరుగా రైల్వే స్టేషన్ కు వెళ్తే సరి.. కోచ్ రెస్టారెంట్ లో మనకు ఇష్టమైన పదార్థాలు అందుబాటులో ఉంటాయి. ఈ రెస్టారెంట్ 24/7 పనిచేస్తుంది. మనం ఎప్పుడు వెళ్ళినా వేడివేడి ఆహార పదార్థాలను సరఫరా చేస్తారు . ఈ కోచ్ ను నిర్మించింది రైల్వే శాఖ అయినా నిర్వహణ బాధ్యతలను మాత్రం ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించారు. పాత కోచ్ కు 15 లక్షల రూపాయలు వెచ్చించి తయారు చేసిన ఈ రెస్టారెంట్ కు ఏడాదికి 72 లక్షలు లైసెన్స్ ఫీజు నిర్ణయించారు. ఈ రెస్టారెంట్లు ను రైల్వే శాఖ సహాయ మంత్రి దర్శన విక్రమ్ జర్దోష్ చేతులు మీదుగా ప్రారంభింప చేయడం విశేషం

# ఎన్నికల బాండ్ చుట్టూ రాజకీయాలు

విజయవాడ, అక్టోబరు 7, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎన్నికల బాండ్స్ చుట్టూ తిరుగుతున్నాయి. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో 27 కోట్ల రూపాయలు, ఎన్నికల బాండ్ల రూపంలో తెలుగుదేశం పార్టీ ఖాతాల్లోకి వచ్చాయని సీఐడీ ఆరోపిస్తోంది. దీన్నే సాక్ష్యంగా కోర్టులో ప్రవేశ పెడుతోంది. చంద్రబాబు బెయిల్ పిటిషన్ సందర్భంగా వాదించిన సీఐడీ తరఫు లాయర్లు ఎన్నికల బాండ్స్‌ను తెరపైకి తీసుకొచ్చారు. దీంతో వివాదం సరికొత్త మలుపు తిరిగినట్టు కనిపిస్తోంది.రాజకీయ పార్టీకి రూ.20 వేలకు మించి నగదు రూపంలో విరాళం ఇచ్చినట్లైతే, అలాంటి వివరాలన్నింటినీ కేంద్ర ఎన్నికల సంఘానికి, ఆదాయపు పన్ను శాఖకు, సదరు పార్టీ తెలియజేస్తుంది. అవి ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంటాయి. ఏప్రిల్ 2023లో ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ నుంచి తెలుగుదేశం పార్టీ నిధుల వివరాలను సీఐడీ అధికారికంగా డౌన్ లోడ్ చేసింది. అందులోనే ఎవరు ఏ రోజు ఎంత మొత్తంలో విరాళాలిచ్చారో స్పష్టంగా ఉంది. వాటిపై ఆరు నెలల పరిశోధన చేసిన సీఐడీ, ఎలాంటి అవకతవకలు లేకున్నా బురద జల్లడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున నిధులు వచ్చాయని టీడీపీ ఆరోపిస్తోంది. అక్రమ కేసులకు ముడిపెట్టడం, దర్యాప్తు సంస్థలు ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు తలొగ్గి చట్ట వ్యతిరేకంగా పని చేస్తున్నాయని టీడీపీ నేతలు విమర్శించారు. 2018-19లో టీడీపీ ఖాతాకు రూ.27 కోట్లు ఎలక్షన్ బాండ్ల రూపంలో వచ్చాయని సీఐడీ చెబుతోంది. అదే సంవత్సరంలో అవే ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వైసీపీ ఖాతాకు రూ.99.84 కోట్లు, 2019-20లో రూ.74.35 కోట్లు, 2020-21లో రూ.96.25 కోట్లు, 2021-22లో రూ.60 కోట్లు వచ్చాయని వివరిస్తోంది. ఈ విరాళాలిచ్చిన వ్యక్తులు, సంస్థల పేర్లు సాక్షి పేపర్లో ప్రచురించే దమ్మూధైర్యం జగన్ మోహన్ రెడ్డికి ఉందా ? అని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. 6 నెలల క్రితం ఎన్నికల కమిషన్ వెబ్ సైట్ నుంచి సేకరించినట్లు సిఐడి పంచనామా నివేదిక చెబుతోంది. ఆరు నెలల పరిశోధన తర్వాత ఎలాంటి ఆధారాలు దొరక్క ఇప్పుడు కోర్టు ముందు పెద్ద మొత్తంలో నగదు వచ్చిందని అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ మండిపడుతోంది. దేశంలో అనేక రాజకీయ పార్టీలు ఉన్నాయి. వాటికి ఎన్నికల సమయంలో భారీగా నిధులు అవసరం ఉంటుంది. అందుకే విరాళాల సేకరణకు ప్రధాన రాజకీయ పార్టీలు బాండ్లను జారీ చేస్తుంటాయి. ఎన్నికల బాండ్లు ఒక ప్రామిసరీ నోట్ లాంటివి. ఇవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో లభ్యం అవుతాయి. వ్యక్తులు, కంపెనీలు వీటిని కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వాటిని నచ్చిన రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వొచ్చు. రాజకీయ పార్టీలు తమకు వచ్చిన బాండ్లను నగదుగా మార్చుకొని పార్టీ కార్యక్రమాల కోసం వినియోగించుకుంటాయి. 2021-22లో వాటికి వచ్చిన మొత్తం రూ.3289.34 కోట్లుగా ఉంది. అందులో దాదాపు 55శాతం పైగా నిధులు ఎన్నికల బాండ్ల నుంచి సమకూరాయి. రూ.1000, 10,000, 1,00,000, 10,00,000, 1,00,00,000 డినామినేషన్లలో ఈ బాండ్ల అమ్మకం ఉంటుంది. సాధారణంగా ఈ బాండ్లు జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో 10 రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. అదే సార్వత్రిక ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం అదనంగా 30 రోజులు అనుమతినిస్తుంది. విదేశాల్లో రాజకీయ పార్టీలు ఎలాంటి విరాళాలు స్వీకరించకూడదనే పరిమితి కూడా ఉంది. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో బీజేపీ సర్కార్ 2018లో ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఎలక్టోరల్ బాండ్స్ పథకాన్ని పార్లమెంటులో మనీ బిల్లుగా ఆమోదించింది. దీని ద్వారా రాజకీయ పార్టీలకు కోట్లాది రూపాయలు సమకూరినప్పటికీ అవి ఎవరు ఇచ్చారనే విషయం మాత్రం బయట పెట్టాల్సిన అవసరం లేదు. ఈ డబ్బుకు ఆదాయపు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.దేశంలో మూడు వేలకుపైగా రాజకీయ పార్టీలున్నాయి. అవన్నీ కూడా ఎన్నికల బాండ్లు పొందలేవు. ఎందుకంటే అవి కచ్చితంగా ఇటీవలి కాలంలో జరిగిన సాధారణ లేక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఉండాలి. అందులో కనీసం 1 శాతం ఓట్లు పొంది ఉండాలి. రిప్రెజెంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ 1951 సెక్షన్ 29 ఎ ప్రకారం పార్టీ రిజిస్టర్ అయి ఉండాలి. అన్ని అర్హతలు కలిగిన రాజకీయ పార్టీ విరాళంగా పొందిన ఎన్నికల బాండును డిపాజిట్ చేస్తే దానికి సంబంధించిన నగదు అదే రోజు పార్టీ ఖాతాలోకి వెళుతుంది. 2018 నుంచి ఈ పథకం అమలులో ఉంది. 2022 జులై నాటికి ఎస్బీఐలో కొనుగోలు చేసిన మొత్తం ఎన్నికల బాండ్ల విలువ 10వేల కోట్లు దాటింది.

# కమలానికి ఎందుకిలా....

రాజమండ్రి, అక్టోబరు 7,ఎన్నికలు దగ్గర పడేకొద్దీ కమలం పార్టీకి సీన్ సితారవుతోందట.ఏపీలో పార్టీ ఎదుగు బొదుగు లేకుండా పోతోందని పిక్చర్ క్లియర్ అయిందట స్థానిక నాయకులకు. నేతల మధ్య జరుగుతున్న అంతర్గత సంభాషణల్లో బీజేపీ నేతల్లో నిర్వేదం.. నిస్సాయత.. అనాసక్తత వంటివి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయట. మనమేం చేయగలం.. అంతా పైవాడే చేయాలంటూ ఎదురుగా ఉన్న పార్టీ పెద్దల ఫోటోలవైపు చేతులెత్తి చూపుతున్నారట ఏపీ నేతలు.మరీ ముఖ్యంగా టీడీపీ-జనసేన పొత్తు ఖరారయ్యాక.. దాన్ని ఎలా అర్థం చేసుకోవాలో కూడా తెలియని పరిస్థితి ఏపీ బీజేపీ నేతలది. అయితే? పవన్ తప్పు చేశారనో, లేదంటే మనం కూడా వాళ్ళతో కలిసి వెళతామనో, ఇంకా కాదంటే పరిశీలిస్తున్నామనో చెప్పాలిగానీ? ఇలా సైలెంట్‌గా ఉండటం ఏంటని అడుగుతున్నారట. కనీసం పవన్‌తోగానీ, ఇతర జనసేన నేతలతో గానీ సంప్రదింపులు జరపకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని తమలో తాము మాట్లాడుకుంటున్నట్టు తెలిసింది. ఈ విషయంలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోకుండా ఢిల్లీ పెద్దలు వ్యవహరించడం కరెక్ట్ కాదని రాష్ట్ర నాయకుల అభిప్రాయం. అలాగే ఏపీలో రాజకీయ పరిస్థితిని, బీజేపీ ఎదుర్కొంటున్న ఇబ్బందులను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత రాష్ట్ర నాయకత్వం మీద లేదా..? అని గుర్రుగా ఉన్నారట మరికొందరు. ఈ మాత్రం దానికి అధ్యక్ష స్థానంలో సోము వీర్రాజు కూర్చొంటే ఏంటీ..? పురంధేశ్వరి ఉంటే ఏంటీ..? సామాన్య కార్యకర్త అయితే ఏంటీ..? అనే గుసగుసలు ఇంటర్నల్‌గా వినిపిస్తున్నాయి.ఇదే సందర్భంలో పవన్ కళ్యాణ్ లేకుండా ఎన్నికల్లో పోటీకి దిగితే సీట్లే కాదు.. ఓట్లు కూడా రావంటూ.. జాప్యంపై రుసరుసలాడుతున్నారు కమలం నేతలు. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ హస్తం ఉందనే ప్రచారం కమలానికి కారం పూసే వ్యవహారంగా మారింది. చంద్రబాబు అరెస్ట్ వెనుక బీజేపీ ఉందనే వాదనను గట్టిగా ఖండించాలని, వెంటనే స్పందించకుంటే? ఇప్పటికే జీరోలో ఉన్న పార్టీ మైనస్‌కు వెళ్లడం ఖాయమంటున్నారు కొందరు నాయకులు. ఏకంగా టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా బీజేపీ పాత్ర ఉందో.. లేదో దేవుడికే తెలియాలంటూ నర్మగర్భంగా కామెంట్స్ చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ తరహా ప్రచారానికి వీలైనంత త్వరగా చెక్ చెప్పాలనేది మెజార్టీ కమలం నేతల వాదన. అటు పవన్‌తో పొత్తు విషయంలోనూ ఏం చెప్పక.. ఇటు చంద్రబాబు అరెస్ట్ విషయంలోనూ ఎలాంటి స్పందన లేక, మౌన మునిలా కూర్చొంటే రాజకీయం ఎలా చేయగలమనేది బీజేపీ నేతల వాదన. మరోవైపు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓ కొన్ని ఓట్లు రావాలన్నా.. ఒకటో రెండో సీట్లు గెలవాలన్నా.. టీడీపీ-జనసేన కూటమితో వెళ్లక తప్పదనేది ఎక్కువ మంది ఏపీ నేతల అభిప్రాయంగా కనిపిస్తోంది. అలా కాకుండా.. మేమింతే.. మా స్టైలింతే అంటూ కాలాయాపన చేస్తూ ఉంటే.. గూట్లో ఉన్న గుండ్రాయిని తెచ్చి గొంతులో పెట్టుకున్నట్టే అవుతుందనేది వాళ్ళ మాట. ఏపీలో బీజేపీ ఈ దుస్థితిలో ఉండడానికి అధిష్టానమే కారణం అన్న అభిప్రాయం స్థానిక నేతల్లో ఉన్నట్టు తెలిసింది. రాష్ట్రంలో నేతల చేతులు కట్టేసి.. రాజకీయం చేయమంటే ఎలాగన్న ఆవేదన వ్యక్తమవుతోంది. అందుకే అంతా? మీరే చేశారని అటువైపు చేతులు చూపుతున్నారు లోకల్ లీడర్స్.

# కలిసే ముందుకు వెళ్దాం...



విజయవాడ, అక్టోబరు 7, టీడీపీతో కలిసి వెళ్తామని ఎవ్వరూ ఊహించని టైంలో ప్రకటించారు పవన్ కల్యాణ్. సడెన్‌గా చేసిన ఈ ప్రకటనపై మిత్రపక్షం బీజేపీతో పాటు ఏపీ రాజకీయ వర్గాల్లో కూడా ఆశ్చర్యం వ్యక్తమైంది. ఈ ప్రకటనైతే వస్తుంది కానీ.. కొంచెం ఆలస్యం అవుతుందని భావించారు అంతా. కానీ ఇంత సడెన్‌గా.. అదీ.. చంద్రబాబు జైల్లో ఉండగా వస్తుందని ఎవ్వరూ అంచనా వేయలేదు. విధంగా అందరికీ షాక్ తగిలినట్టే ఉందట. అయితే.. వాళ్లూ వీళ్లూ షాకైతే ఫర్వాలేదు. చేయాల్సిన కామెంట్లు చేస్తారు.. విమర్శిస్తారు. కానీ, పార్టీ కేడర్‌కే ఆ పరిస్థితి ఎదురైతే ఎలా? వాళ్ళ నమ్మకం సడలితే ఎలాగన్నది ఇప్పుడు బిగ్ క్వశ్చన్. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు.. పవన్ కామెంట్లను కనుక విశ్లేషిస్తే.. ఆయన ప్రకటనను ఆ పార్టీ కార్యకర్తలు.. పవన్ అభిమానులే జీర్ణించుకోలేకపోతు న్నారా..? అనే చర్చ జరుగుతోంది. ఈ ఫీడ్ బ్యాక్ ఉండబట్టే? ఆయన లైన్, మాట తీరు కూడా మారిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. టీడీపీతో పొత్తు ఉంటుందని ప్రకటించిన తర్వాత నుంచి పవన్ మాట తీరులో స్పష్టంగా మార్పు కన్పించింది. అర్థం చేసుకోండి.. సర్దుకుపోండి.. కలహాలు వద్దు.. ఎగ్రెసివ్‌గా వెళ్లొద్దు.. గొడవలు పడొద్దు.. గతం గతః అనే రీతిలో ఉన్నాయి ఆయన మాటలు.పార్టీ విస్తృత స్థాయి సమావేశంలోనూ.. ఆ తర్వాత జరిగిన అవనిగడ్డ బహిరంగ సభలోనూ ఇదే తరహాలో మాట్లాడారాయన. అలాగే బందరులో జరిగిన ఇన్‌సైడ్ మీటింగ్‌లోనూ పవన్‌తో పాటు పార్టీ ఇతర పెద్దలు కూడా ఇదే కామెంట్లను వారి వారి స్టైల్లో రిపీట్ చేస్తూ వస్తున్న పరిస్థితి. అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శి హోదాలో వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ నాగబాబు చేస్తున్న కామెంట్సే ఇందుకు నిదర్శనమంటున్నారు. వరస చూస్తుంటే.. పవన్ ఓవైపు.. నాగబాబు మరోవైపు.. నాదెండ్ల మనోహర్ ఇంకో వైపు ఉండి పార్టీ కేడర్‌ను.. లీడర్లను పొత్తుకు అంగీకరింప చేసే విధంగా ఒత్తిడి తీసుకురావడమో.. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తుండడమోలాంటివి కనిపిస్తున్నాయన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. టీడీపీతో పొత్తుకు వెళ్లాలన్న పవన్ నిర్ణయాన్ని బహిరంగంగా ఎవ్వరూ వ్యతిరేకించకున్నా?కేడర్‌కు మింగుడుపడటంలేదా అన్న చర్చ జరుగుతోంది. దీంతో అసలుకే మోసం వస్తుందని, పొత్తు పండదేమోననే ఆందోళనతో పవన్ అండ్ టీమ్.. ప్లీజింగ్ జానర్‌ను ఎంచుకున్నారనేది ఏపీ పొలిటికల్ సర్కిల్సులో వినిపిస్తున్న మాట. ఇదే సందర్భంలో మరో చర్చా జరుగుతోంది. ప్రస్తుత పరిణామంతో అవునన్నా.. కాదన్నా.. పవన్ టీడీపీకి పెద్ద దిక్కుగా మారడంతో పాటు.. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో ఓ విధంగా చెప్పాలంటే కింగ్ మేకర్ పాత్ర పోషించే పరిస్థితికి ఎన్నికలకు ముందే చేరుకున్నారనేది జనసేన వర్గాల్లో కొందరి అభిప్రాయం. ఇప్పుడు తాము లేనిదే జగన్‌ను ఎదుర్కొవడం కష్టమని.. టీడీపీ నేతలు భావిస్తున్నా.. జనసేన ఉండటంతోనే టీడీపీకి బలం వచ్చిందని వైసీపీ లెక్కలేస్తున్నా.. అంతా తమ చుట్టే తిరుగుతోందనే విషయాన్ని గుర్తించాలని అంటున్నారు.ఈ పరిస్థితుల్లో ఎన్నికల తర్వాత పోషించే కింగ్ మేకర్ పాత్రను ముందుగానే పవన్ పోషిస్తున్నారని భావించొచ్చుగా అని ప్రశ్నిస్తున్నారు ఆ నాయకులు. తమ అధినేత సడెన్‌గా నిర్ణయాన్ని ప్రకటించడం వల్లనే కేడర్‌ను కన్విన్స్ చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని అంటున్నారు. లీడర్లే కాదు.. గతంలో తాను కూడా చంద్రబాబుతో విబేధించాననే విషయాన్ని వివరించడం ద్వారా.. రాష్ట్రం కోసం.. పార్టీ కోసం వ్యూహాత్మకంగా ఏ విధంగా సర్దుకుపోవాలో చెప్పి కన్విన్స్ చేస్తున్నారని అంటున్నాయి పార్టీ వర్గాలు. అయితే? ఆయన సర్దుకుపోయినట్టు కేడర్.. లీడర్లు సర్దుకుపోతారా..? సర్దేసుకుంటారా..? అనేది చూడాలన్న చర్చ కూడా మొదలైంది. ముందు ముందు గ్లాస్ పార్టీలో పరిణామాలు ఎలా మారతాయో చూడాలి.

# ధరల్లేక అరటి రైతులు



రాజమండ్రి, అక్టోబరు 7, అరటి ధరలు ప్రస్తుతం నేలచూపులు చూస్తున్నాయి. కొన్ని పండగలకు ఊరిస్తూ.... మరికొన్ని పండగలకు ఉసూరుమనిపిస్తున్నాయి. శ్రావణ మాసంలో కర్పూర రకం అరటి గెల రూ.400 నుంచి రూ.600 వరకూ అ వ ం ్మ డ ం పో ం ం ం ది. వినాయకచవితికి ఈ ధర రూ.400 పరిమితం కాగా, ప్రస్తుతం రూ.200 నుంచి రూ.250కి మించిలేదు. చక్రకేళి రకం గెల గత నెలలో రూ.550 ఉండేది. ప్రస్తుతం రూ.350కు ధర పతన మైంది. అమృతపాణి రకం గెల రూ.350 నుంచి రూ.250కు దిగజారింది. నెల వ్యవధిలో ధరలు పడిపోవడంతో ఎకరా ఒక్కంటికీ రూ.50 వేల వరకూ నష్టం వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా అరటి సాగవుతోంది. తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లో ఈ పంటను అధికంగా సాగు చేస్తున్నారు. ఈ రెండు జిల్లాల్లోని మరో ఎనిమిది మండలాల్లో అక్కడక్కడా అరటి సాగులో ఉంది. అధికారిక గణాంకాల ప్రకారం ఈ రెండు జిల్లాల్లో సుమారు 45 వేల ఎకరాల్లో అరటిని సాగు చేస్తున్నారు. సుమారు ఎనిమిది లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అరటి పంటపై ఆధారపడి 25 వేల మంది రైతులు, వ్యాపారులు, ప్రధానంగా కర్పూరం, తెల్ల చక్రకేళి, బుసావళి ఎర్ర చక్రకేళి తదితర రకాల అరటిని రైతులు సాగు చేస్తున్నా రు. రకాన్ని బట్టి వీటి సాగు, రవాణాకు ఎకరా ఒక్కంటికీ రూ.70 వేలు నుంచి రూ.1.50 లక్షల వరకూ పెట్టుబడి అవుతోంది. గెల రూ.500 నుంచి రూ.700 పలికితేనే తమకు గిట్టుబాటు అవుతుందని, లేకుంటే పెట్టుబడి ఖర్చులు అరటి సాగుకు ప్రభుత్వం కొన్నేళ్లుగా రాయితీ ఇవ్వడం లేదు.

# ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఉచిత వైద్యం

**పౌష్టికాహారం స్టాల్ ను పరిశీలించిన అధికారులు**





పెద్దకడబూరు అక్టోబరు 07 (విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం కేంద్రంలో పౌష్టికాహారం వారోత్సవాలలో భాగంగా పెద్దకడబూరులోని పంచాయతీ ఆఫీసు వద్ద ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను అధికారులు పరిశీలించారు. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే రోగాలు దరికి రావని సూపర్ వైజర్ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ద్వారా పేదలందరికీ ఉచితంగా వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాంను ప్రారంభించారు. ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం ద్వారా పేదలకు వైద్య సిబ్బంది 9 రకాలైన వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఇందులో వైసీపీ నేతలు రామాంజనేయులు, రఘురామ్, జాము మూకయ్య, ముక్కరన్న వైఎస్ఆర్ సి పి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనం పెంచాలి ఎంపీడీఓ కు వినతి పత్రం



పెద్దకడబూరు అక్టోబరు 07: ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని మండల పరిషత్తు కార్యాలయము నందు పెద్దకడబూరు మండలంలోని ఉన్న ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు నాగరాజు, రాజు, మల్లికార్జున, నరసప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభాకర్ కు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతిపత్రం అందజేశారు. ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్లు భీమన్న, కంబగిరి, శాంతప్ప, నర్సింహులు, నాగేష్, గంగన్న, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానానికి ఎన్టీఆర్ జిల్లా వాస్తవ్యుల విరాళం.



శ్రీశైలం అక్టోబర్ 7 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవాలయంలో ప్రతినిత్యం భక్తులకు జరిగే అన్న ప్రసాద వితరణకు గాను ఎన్టీఆర్ జిల్లా వాస్తవ్యులు కే.కాశీ విశ్వేశ్వర శర్మ వారు దేవాలయ పర్యవేక్షకులు ఎ. నాగరాజుకు అందజేశారు. దేవాలయం వారు వీరికి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, స్వామివారి లడ్డు ప్రసాదాన్ని,చిత్రపటం ను అందజేశారు.

# కృపమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

**– రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యను ఖండించండి.**

**– ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్**



ఎమ్మిగనూరు అక్టోబర్ 7 విభారె న్యూస్.శాంతియుత నిరసనపై ప్రభుత్వ ధమనకాండ విడనాడాలని ఏపీ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శివలక్ష్మి, నాయకురాలు రంగ లక్ష్మి నరసమ్మ పేర్కొన్నారు.. శనివారం ఆశ వర్కర్లపై నిర్బంధాలను నిరసిస్తూ (ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు జిల్లా తాడేపల్లి లో ప్రభుత్వ ఒత్తిళ్లతో ఆకస్మికంగా చనిపోయిన కృపమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి, గుంటూరు జిల్లా కార్యదర్శి లక్ష్మి ,ఆశా కార్యకర్తలు, సిఐటియు జిల్లా నాయకులను శుక్రవారం రాత్రి అరెస్టు చేసి తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు.శనివారం ఉదయం కె.ధనలక్ష్మి,లక్ష్మి తదితరులను బలవంతంగా వాహనాల్లో ఎత్తిపడేసి ఎక్కడికి తరలిస్తున్నారో చెప్పకుండా గుంటూరు వైపు తీసుకెళ్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి శనివారం ఉదయానికి కృపమ్మ కుటుంబానికి ఎక్స్గ్రేషియో ప్రకటన వస్తుందని నమ్మబలికిన అధికారులు అందుకు విరుద్ధంగా నాయకులను ఆశా కార్యకర్తలను మరోసారి అరెస్టు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.నిత్యం దళితుల గురించి మహిళల గురించి గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇంత సిగ్గుమాలిన విధంగా వ్యవహరించడం మహిళ లోకాన్ని నివ్వర పరుస్తోంది.జగనన్న సురక్ష కార్యక్రమం పేరుతో ఆశా వర్కర్లకు నిద్రాహారాలు లేకుండా చేస్తున్నారు దీని మూలంగానే చిత్తూరు జిల్లాలో జానకి అనే ఆశ వర్కర్ నాలుగు రోజుల క్రితం మృతి చెందింది. ఇప్పుడు గుంటూరు జిల్లా తాడేపల్లి లో కృపమ్మ చనిపోయింది.ఈ మృతులు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే.రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి వీరు ఇరువురు ప్రాణాలు కోల్పోయారు.వీరి కుటుంబాలను ఆదుకొని ఆశా వర్కర్లలో నెలకొన్న భయాందోళనలను తొలగించాల్సిన బాధ్యత నుండి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకోవడమే గాక న్యాయం కోరుతున్న గొంతులు నొక్కి నిర్బంధాన్ని ప్రయోగిస్తోంది.ప్రభుత్వ దుర్మార్గ చర్యలను రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. చనిపోయిన ఆశ కార్యకర్తల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో ప్రకటించాలి, కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, ఇల్లు ఇళ్ల స్థలం ఇవ్వాలి, జగనన్న సురక్ష పేరుతో ఆశా వర్కర్లపై మోపిన పని భారాన్ని తగ్గించాలి అధికారుల వేధింపులు ఆపాలి,ఆశా వర్కర్లకు చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసమ్మ అన్వేశ్వరి విశాలాక్షి లక్ష్మి రహీం బి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దంపతుల కుమార్తె షేక్ సమ్రీన్ కు సన్మానం

**– వైద్య విభాగంలో ప్రభుత్వ కోటలో సీటు దక్కించుకున్న ఆణిముత్యం షేక్ సమ్రీన్ : తాసిల్దార్.**



ఎమ్మిగనూరు అక్టోబర్ 7 విభారె న్యూస్.రేషన్ దంపతుల కుమార్తె ఆణిముత్యం షేక్ సమ్రీన్ వైద్య విభాగంలో ప్రభుత్వ కోటలో ఏ క్యాట్ లో ఎంబిబిఎస్ సీటును కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్ అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మిగనూరు తహసిల్దార్ కే. ఆంజనేయులు మాట్లాడు తూ ప్రజలకు సేవలందించే అవకాశం దక్కడం ఎంతో అదృష్టమన్నారు. అన్ని వృత్తుల కంటే వైద్యవృత్తి ఎంత గౌరవప్రదంగా ఉంటుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సామెత అందరికీ వర్తిస్తుందన్నారు.ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆయా రంగాలలో సేవలందించగలన్నారు. ఎంత ధనం ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏపనిచేయలేక ని సహాయక స్థితిలో ఉంటారన్నారు. కాబట్టి రేషన్ డీలర్ల పిల్లలకు పేద ప్రజలకు సేవలు చేసుకునే భాగ్యందక్కడం నేను తాసిల్దార్ గా ఎంతో సంతోషిస్తున్నాను అన్నారు. నీట్ లో ర్యాంకు సాధించి కన్వీనర్ కోటలో ఎంతో పట్టుదలతో తిరుపతిలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ సీటును కైవసం చేసుకున్న షేక్ సమ్రీన్ అభినందించారు. ఏదైనా పట్టుదలతో సాధిస్తే సాధ్యం కానిది అంటూ లేదని ఇందుకు డీలర్ల పిల్లలే నిదర్శనం అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలోనే గట్టి ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు.అందుకు శ్రమిస్తే. విజయం మీ సొంతమవుతుందన్నారు. నిరుత్సాహానికి తావు లేకుండా ముందుకు వెళ్లాలని ఆయన హితువు పలికారు.అనంతరం ఆణిముత్యం షేక్ సమ్రీన్ తహసిల్దార్ ఆంజనేయులు శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా రేషన్ దంపతులు తల్లి షహనాజ్ బేగం,తండ్రి ఎస్.మహబూబ్ బాషాఅధికారులు,డీలర్లు,అభినందించి మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గురు రాజారావు, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, మండల సర్వేర్ ,సిబ్బంది, రేషన్ డీలర్లు,గుడికల్ రాముడు, తిమ్మారెడ్డి, రవి, నరసింహులు ,రామలింగడు,కొలుట్ల ఈరన్న, తదితరులు పాల్గొన్నారు

# ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం...



విభారే న్యూస్ డోన్ ప్రతిని:- అక్టోబర్7 ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన ఫోటో గ్రాఫర్ రాము కుటుంబానికి ఆర్థిక సహాయం గా 34000 రూ,,లు శనివారం ఎన్ జి ఓస్ కార్యాలయం నందు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, ఫోటో యూనియన్ అధ్యక్షుడు శాంతి, ఫోటో స్టూడియో రాజు, వైస్ ప్రెసిడెంట్, యుగేందర్ నాథ్ రెడ్డి, సెక్రెటరీ రాయల్ ఫోటో స్టూడియో రవి, ట్రెజరర్ హరీష్, జాయింట్ సెక్రెటరీ జయరాం, సీనియర్ ఫోటోగ్రాఫర్ జహీర్, భాస్కర్, జ్యోతి ఫోటో స్టూడియో శ్రీను, ఫోటోగ్రాఫర్ రాము, భాను, రమణ, బాబు, ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్తాం

**మూడు రాజధానులపై ఊసేత్తని వైసిపి ప్రభుత్వం**
**రీ సర్వేలో తప్పులు జరుగుతున్నాయి**
**కలెక్టర్ వద్ద రైతులతో ధర్నా**
**మాజీ మంత్రి భూమా అఖిలప్రియ**



విలేఖర సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ఆళ్ళగడ్డ ప్రతినిధి అక్టోబర్ 07 విభారె న్యూస్ :- మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరిగిందన్నారు. ఆయన ఏం తప్పు చేశారన్న దానిపై ఇప్పటివరకు కూడా సిఐడి అధికారులు రుజువు చేయలేకపోయారన్నారు. ఏదో ఒక విధంగా చంద్రబాబును జైల్లో పెట్టాలని వైసిపి ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. స్కిల్ స్కాంలో మొదట 3 వేల కోట్ల కుంభకోణం అని ఆ తరువాత 330 కోట్లని చివరకు 27 కోట్లు జరిగిందని వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు మచ్చలేని నాయకుడిగా వస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని మూడు రాజధానుల పేరుతో భ్రష్టు ప్రకటించారని ఆమె ఎద్దేవా చేశారు. చివరకు మూడు రాజధానుల ఊసే లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేలో అవకతవకలు జరుగుతున్నాయని రైతుల పొలాల్లో తేడాలు ఉండడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రీ సర్వేపై రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. త్వరలోనే రైతులతో కలిసి జరుగుతున్న అవకతవకలపై రైతులతో కలిసి కలెక్టరేట్లో వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. మూడు రోజుల్లోగా భూ రీ సర్వే పై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. తెదేపాయంలో చేపట్టిన టిట్కో ఇల్లు, మంచినీటి పథకాలు ఇప్పటికీ పూర్తి కాకపోవడం విచారకరమన్నారు.

# ఆంధ్రరాష్ట్రంలో నియంత పాలన సాగుతుంది..





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్7 నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో “మేము సైతం” అంటూ డోన్ లో 25వ రోజు డోన్ పట్టణ టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలుచేపట్టారు.ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నిరాహారదీక్షలో కూర్చున్నా వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ..మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు బయటకు వచ్చేవరకు ఈ పోరాటాలను ఉద్రుతం చేయాలని, రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ప్రజలకు వివరిస్తూ ఎండగడుతున్నాడనే ఉద్దేశ్యంతోనే అక్రమ అరెస్ట్ లకు పాల్పడుతున్నారని. నేడు రాష్ట్రం అభివృద్ధి చెందకా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు తరలిపోతున్నా పరిస్థితిని మనమంతా చూస్తున్నామని , ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.దీక్ష లో కూర్చున్నా వారు:నంద్యాల జిల్లా టీ నిఅధ్యక్షులు అజీజ్, బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను,వీరాంజి, మైనారిటీ కమిటి నాయకులు ఆలిబాబా, శేఖర్ గౌడ్,పెద్ద కాంత్, షాషా,జయరాముడు , మాబు,రామాంజినేయులు,బ్రహ్మయ్య, మెకానిక్ భాష, భాష, వేంకటేశ్వర్లు , బిఎడ్ భాషా, మల్లిఖార్జున, శివ, డాన్ శీను, పార్థ సారధి రెడ్డి, వెంకటాపురం రాజు, ఫిలిప్ , జహరుద్దీన్, జ్యోతి ఫోటో స్టూడియో శ్రీను, మోహన్, ఫకృద్దిన్, మధు, వంశీ, హర్ష తదితరులు.సంఘీభావం తెలిపిన వారు: రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే భరత్ రెడ్డి,అడ్వకేట్ లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్, నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, గోవిందరెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఎస్ టి యు ఘన సన్మానం...

విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్7 రచయిత, ప్రవచనకర్త, కవి, విద్యావేత్త, నెహ్రూ నగర్ కాలనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సురేష్ బాబు ని ఎస్ టి యు డోన్ మండల శాఖ తరపున ఘనంగా సన్మానించారు. స్థానిక కొత్తపేట ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ఎస్ టీ యు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఈ షణ్ముర్తి మాట్లాడుతూ సురేష్ బాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందడం నిజంగా సంతోషకరమైనదని, సురేష్ బాబు గతంలో ఎన్నో పురస్కారాలు పొందారు, ఇప్పుడు ఈ అవార్డుకు నూటికి నూరు శాతం అర్హుడని షణ్ముర్తి అన్నారు. సురేష్ బాబు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ అవార్డులను పొందాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు ఇక్బాల్ భాష, జిల్లా నాయకులు జీవీ రమణ, మౌలాలి, ఎస్టీయూ గౌరవాధ్యక్షులు నందప్ప, ప్రధాన కార్యదర్శి భాస్కర్,మీడియా కన్వీనర్ విశ్వనాథ్,ఉపాధ్యాయ వాణి కన్వీనర్ శ్రీనివాస కుమార్ మరియు సీనియర్ నాయకులు శివప్రసాద్, హీరా లాల్ నాయక్, ప్యాపిలి, తుగ్గలి మండల నాయకులు చంద్రమౌళి, చిన్నపరెడ్డి లక్ష్మిరెడ్డి, టి.శ్రీనివాసులు ఎం.ఏ శ్రీనివాసులు, రమణ రంగనాథ్, రాంప్రసాద్ వెంకటేష్, మునీంద్ర, పవన్ కుమార్, రాము నాయక్, నారాయణ,సుంకన్న,చంద్రబాబు తదితర నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**